

# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 29-12-2025 పేజీలు : 9

జాతీయ ఉపాధి హామీ పథకాన్ని

## నిర్వీర్యం చేస్తే సహించం

నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతల హెచ్చరిక



8

పంచాయతీ ఎన్నికలతో

# పార్టీల్లో జోష్

- అదే దూకుడుతో ముందుకు
- మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో పట్టు కోసం కార్యాచరణ




వరంగల్ డిసెంబరు 28

జిల్లాలో డిసెంబరులో నిర్వహించిన పంచాయతీ ఎన్నికలతో ప్రధాన పార్టీలో జోష్ కనిపిస్తోంది. మరో మూడు రోజుల్లో 2025 ముగిసిపోనుంది. ఏడాది కాలంలో జిల్లాలో రాజకీయ సమీకరణాలు ఊహించని మలుపులు తిరిగాయి. జిల్లాలో ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో తమ మద్దతుదారులను గెలిపించుకోవడం కోసం ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడ్డాయి. జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు విభిన్న తీర్పునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా జిల్లాలో మాత్రం దీనికి భిన్నంగా ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త డీసీసీల నియామకానికి శ్రీకారం చుట్టింది. దీంతో ఏఐసీసీ పరిశీలకులను జిల్లాలకు పంపించింది. డీసీసీల నియామక బాధ్యతలను వారికి అప్పగించింది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చి బీఆర్ఎస్ తమ పార్టీ మద్దతుదారులను గెలిపించుకున్నారు.

చేపల వేటకు

## వెళ్లి వ్యక్తి మృతి

వెంకటాపురం,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని అంకన్నగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నవీన్(33)చేపల వేటకు వెళ్లి మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..

మేడారం ఆలయానికి

## భారీగా తరలివచ్చిన భక్తులు

8 లో..

- కట్టుదిట్టమైన భద్రతతో భక్తులకు సాఫీగా దర్శనం
- 200 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు
- ఒక వైపు ఆలయ నిర్మాణ పనులు మరో వైపు భక్తుల దర్శనం
- పక్కా ప్రణాళికతో ట్రాఫిక్ క్లియరెన్స్,క్రౌడ్ నిర్వహణ



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క– సారలమ్మ జాతరకు నెల రోజుల ముందే ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ ఆధ్వర్యంలో..

# జిల్లాలో పెద్దపులి సంచారంప్రజలు ఆందోళన చెందవద్దు

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో పెద్దపులి సంచారం జరిగినట్లు సమాచారం అందిందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. చిట్యాల మండలం జడల్‌పేట శివారు భీష్మ నగర్ ప్రాంతంలో పెద్దపులి ఎద్దుపై దాడి చేసి చంపిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన నేపథ్యంలో స్థానిక ప్రజలు భయాందోళనకు గురైనప్పటికీ, ఆందోళన చెందవద్దని జిల్లా ఎస్పీ ప్రజలకు భరోసా ఇచ్చారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు రాత్రి సమయాల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఒంటరిగా అడవుల వైపు లేదా పొలాల వైపు వెళ్లవద్దని,పెద్దపులి కదలికలపై అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలీసు శాఖ నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల భద్రతకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలోకి వచ్చే వరకు అవసరమైన పోలీస్ బందోబస్తు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిరావ దినోత్సవ వేడుకలు





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ మరియు జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ కోట రాజబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిరావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ స్థాపన లక్ష్యాలు, ఆశయాలు అలాగే దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ పోషించిన కీలక పాత్రను నాయకులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజల హక్కైన జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరు తొలగించాలనే బీజేపీ ప్రభుత్వ అప్రజాస్వామిక నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు జాతీయ రహదారిపై శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ఐక్యత, లౌకికత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# లంబాడా సమాజానికి నూతన దిశ చూపనున్న కమిటీ

**- లంబాడా కమిటీ అధ్యక్షులుగా సునీల్, రాజు- ప్రధాన కార్యదర్శిగా యోగి కార్యదర్శిగా రమేష్ లు ఎన్నిక**



**వెంకటాపూర్,డిసెంబర్28 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలోని బొజ్జ నాయక్ తండాలో ఆదివారం లంబాడా కుల సంఘం కమిటీ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించారు.గౌరవ అధ్యక్షులు బానోత్ పర్తి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నికల్లో కమిటీ అధ్యక్షులుగా బానోత్ సునీల్,జరుపుల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బానోత్ యోగి,కార్యదర్శిగా అజ్మీర రమేష్,కమిటీ సలహాదారులు గా బానోత్ రవి,జరుప్ల రమేష్ లు ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ.. లంబాడా కుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధి,ఐక్యత, విద్య,ఉద్యోగ అవకాశాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తండాఅభివృద్ధితో పాటు యువత సంక్షేమం,సామాజిక న్యాయం కోసం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు.కమిటీ ఎన్నిక విజయవంతంగా జరగడంపై కుల పెద్దలు,మహిళలు, సంఘ సభ్యులు నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జగన్ నాయక్, కపిల్,రాజేందర్,లాలెందర్, రవి,గోపాల కృష్ణ,జవహర్ నాయక్,రాహుల్,రఘు, జీవన్, కరణ్ సింగ్,భజ్జు నాయక్, నరాణ్ సింగ్, నాగరాజు,కళ్యాణ్,రాజేందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిరావ దినోత్సవ వేడుకలు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిరావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మోతె నీలరాణి%--%సాంబయ్య, ఉపసర్పంచ్ గోగుల రాజమద్దుల కృష్? ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి సంస్కరణల ద్వారా రైతులకు హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామ స్వరాజ్యాన్ని అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. అలాగే ఎంఎన్ఆర్‌జీఈవీ ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించిందని, విద్య,ఆరోగ్య రంగాలకు పెద్దపీట వేసి సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. దేశానికే కాదు, గ్రామ స్థాయి అభివృద్ధికి కూడా కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకర్, వార్డు సభ్యులు చేకూర్తి శేఖర్, మోతె నాగమణి,సమ్మయ్య, కన్నూరి పద్మ,రవి, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు యూనియన్ లో వందమంది ఆటో కార్మికులు చేరిక



**వెంకటాపురం,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ గోదాం ఆవరణలో ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కట్టచారి మాట్లాడుతూ..సిఐటియు పోరాటాలకు ఆకర్షితులైన సుమారు వందమంది ఆటో డ్రైవర్లు,ఓనర్లు ఆదివారం సిఐటియు యూనియన్ లో చేరారని తెలిపారు.కార్మికుల కోసం సంఘం నిరంతరం పోరాటాలు ఉద్యమాలు చేస్తుందని,సంఘం ఎల్లవేళలా ఆటో కార్మికులు అండగా ఉంటుందని,ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అందించే పేదల సంక్షేమ పథకాలను ఆటో కార్మిలకు కూడా వర్తింపజేసి ఎందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయాలని అన్నారు.ఆటో కార్మికుల తమ వృత్తిలో ఎదుర్కొంటున్న ఇందల ధరలు,ఆదాయలోటు,సామాజిక భద్రత వంటి సమస్యలను చర్చించారు.అనంతరం ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.మండల యూనియన్ అధ్యక్షులుగా బట్ట సుధాకర్,ఉపాధ్యక్షుడిగా బద్ది అశోక్,ప్రధాన కార్యదర్శిగా యగ్గాడి సమ్మయ్య,కోశాధికారిగా చింత హరికృష్ణ,సభ్యులుగా కల్లమల్ల విజయ్ తదితరులను ఎన్నుకున్నారు.

# పశువుల చికిత్స స్టాండ్ ని ప్రారంబించిన

**గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్**



**చెన్నారావుపేట డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో పశువుల చికిత్స స్టాండ్ ని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ని పలువురు రైతులు గ్రామస్తులు అభినందించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ బాధవత్ పెద్ద వీరు బాధవత్ వీరు నాయక్ గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లావుడ్యా వెంకన్న ముత్యం భద్రయ్య పెద్దమ్మల రాజేందర్ వార్డు సభ్యుడు ఇస్లావత్ స్వరూప వీరు బాధవత్ సురేష్ మాజీ వార్డు సభ్యుడు ఇస్లావత్ స్వామి నాయక్ తేజావత్ శివ బాధవత్ వీరు రాంచంద్రు నాయక్ గోపాల మిత్ర ప్రసాద్ గ్రామ పంచాయతీ సిబ్బంది కొమ్మాలు ఎల్లగౌడ్ బాను ప్రసాద్ మహిళలు ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సూరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు



**ఎల్కతుర్తి డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు బచ్చు శ్రీధర్ రావు బచ్చు బాబురావు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఏ ఎం సి డైరెక్టర్ బచ్చు బాబురావు, వార్డు మెంబర్ ఎండి జావీద్, కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మొలుగూరి భాస్కర్, మాజీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు భాష బోయిన వీరప్ప, పులింటి సుధాకర్, కుర్ర పెద్ద ప్రకాష్, మాజీ వార్డు నెంబర్ చల్లూరి వేణు, ఎస్.కె.సమీర్, గోషిక రవి, బొమ్మనవేన కుమారస్వామి, సింగన బోయిన కుమారస్వామి, ఇసంపల్లి స్వామి, వేముల రాజు, పోలాటి వేణు, పోలాటి తిరుమల్ రావు, ఎన్ ఎస్ యు నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరణ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి**



**ఎల్కతుర్తి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** భారత జాతీయ కాంగ్రెస్ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి ఆధునిక భారత నిర్మాణం వరకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్య వైద్యం పేదల సంక్షేమం సామాజిక న్యాయం వంటి రంగాల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన విధానాలను దేశ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఉన్నత విద్యా సంస్థల, ఐఐటీలు, ఎయిమ్స్ వంటి ప్రముఖ వైద్య సంస్థల ఏర్పాటు ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రైతులకు మేలు చేసే విధానాలు పేదలకు ఇళ్ల పథకాలు మహిళలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం సామర్థ్యవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమానత్వం, సౌభ్రాతృత్వం,న్యాయం అనే సిద్ధాంతాలతో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల పక్షానే నిలిచిందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కూడా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, బావు పేట సర్పంచ్ బత్తిని రవీందర్, దండేపల్లి సర్పంచ్ సంపత్, మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ ( బక్కి) యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మంద సుమన్ గౌడ్, బావు పేట గ్రామ అధ్యక్షుడు లింగమూర్తి, మార్కెట్ డైరెక్టర్ బాబురావు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబాల కుమారస్వామి,రంజిత్ రెడ్డి, సుమన్, భీమ్ రాజ్, నితిన్, ప్రదీప్, యాదగిరి, రాజు, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్





**ఎల్కతుర్తి డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం ఇంద్రానగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ వారి తండ్రి అంబాల మొగిలి, మరియు జీలుగుల గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల ప్రదీప్ గౌడ్, రాజు, ప్రవీణ్, తండ్రి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ, వారి మరణం బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారికి అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, సీనియర్ నాయకులు తంగేడ మహేందర్, తంగేడ నగేష్, ఎల్తూరి స్వామి, గొర్లె మహేందర్, కడారి రాజు, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, జీలుగుల ఉపసర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి, మునిగడప శేషగిరి, వేముల శ్రీనివాస్, వేముల సమ్మయ్య, రాజేశ్వరరావు, మాధవరావు, బొంకూరి రజిత, సందెల నరేష్, ప్రవీణ్ కుమార్, కుక్కల చంద్రయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాట్రపల్లి ఎస్సీ కాలనీ లో నీటి పైప్ లైన్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్

**-సర్పంచ్ రాపాక పద్మ**



**రాయపర్తి డిసెంబర్ 28** ప్రజా జ్యోతి:వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ లో ప్రధాన నీటి పైపు లైన్ సమస్యను ఆదివారం ఉదయం తెలుసుకున్న వెంటనే మధ్యాహ్నం లోపు పైపులైన్ మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించిన కాట్రపల్లి గ్రామ సర్పంచ్ రాపాక పద్మ- ప్రశాంత్ సందర్భంగా గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచారం

**ప్రచారం చేస్తున్న ప్రబోధా సేవా సమితి హుజురాబాద్ కమిటీ సభ్యులు**



**అక్కన్నపేట డిసెంబర్ 28 ( ప్రజాజ్యోతి) :** త్రైత సిద్ధాంత ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత వాటి అనుబంధ 101 గ్రంథాల ప్రచారాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల పరిధిలో ఆదివారం ఇంటింటా త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచార వాహనం ద్వారా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్య ఆశీస్సులతో దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుంది ప్రతి ఒక్కరూ కర్మయోగం విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత గ్రంథాల ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తి యోగం, అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, శ్రీరామోజు సతీష్ చారి, గోపికృష్ణ, రామస్వామి, కుమారస్వామి, వంశీకృష్ణ, రవీందర్,రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, ప్రియాంక, పద్మ, రాధిక, ఆశ్రిత, శ్రీదేవి, నక్షత్ర, అద్వితీయ, ప్రచారంలో పాల్గొన్నారు.



# స్నేహితుడి కుటుంబానికి స్నేహం కోసం ఫౌండేషన్ చేయూత

**- బండ రాజు కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సాయం**

**-పలువురికి ఆదర్శనంగా నిలుస్తున్న స్నేహం కోసం ఫౌండేషన్**

**తరిగొప్పుల డిసెంబర్ 28 ప్రజాజ్యోతి :**
అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన స్నేహం కోసం ఫౌండేషన్ సభ్యుడు బండ రాజు తల్లి బండ లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెల్సుకొని ఆ కుటంబాన్ని పరామర్శించి వారి కన్నీళ్లకు ఓదార్పుగా నిలిచారు. తల్లిని కోల్పోయిన ఆ కుటుంబానికి అండగా ఉండాలనే మంచి మనసుతో ఫౌండేషన్ తరఫున రూ. 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇది కేవలం డబ్బు కాదు ఆ కుటుంబంపై ఉన్న ప్రేమ, స్నేహం, బాధలో పంచుకునే మనసుకు ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, "మనలో ఒకరికి వచ్చిన బాధ అందరిదే. సుఖదుఃఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉండడమే స్నేహం కోసం ఫౌండేషన్ అసలైన లక్ష్యం" అని తెలిపారు. ఈ కష్ట సమయంలో బండ రాజు కుటుంబానికి ఫౌండేషన్ ఇచ్చిన ఈ సాయం, వారి మనసులకు కొంతైనా



ధైర్యం, ఓదార్పు ఇచ్చిందని గ్రామస్తులు భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సభ్యులు అంకం రాజు భూక్య శ్రీను రాచకొండ రామకృష్ణ ఎర్రవెల్లి ప్రభాకర్ జాటోత్ రాజు ఎదునూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ అభివృద్ధి పైన అన్ని శాఖల అధికారులుతో

## సమీక్ష సమావేశం చేస్తున్న సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య..

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 28.12.2025:**
జఫర్ గడ్ మండలం లోని రఘునాధ పల్లి గ్రామ అభివృద్ధి పైన గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య అన్ని శాఖల అధికారులు మరియు ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు సమక్షంలో పంచాయతీ సెక్రటరీ రవి, కారోబార్ బిక్షపతి సమక్షంలో గ్రామం లోని పది వార్డు లలో చేయబోయే, సూచించిన అభివృద్ధి పనులను గురించి చర్చించారు. సెక్రటరి వివిధ వార్డులలో చేయవలసిన పనుల వారిగా నమోదు చేసుకొని ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యం, గురించి సమావేశం లో చర్చించమని తెలిపారు. మా గ్రామ అభివృద్ధి పథంలో నడవడానికి మా అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి తోనే సాధ్యం అవుతుందని అన్నారు. అంతేకాకుండా మా గ్రామ అభివృద్ధి కోసం అన్ని పార్టీలకు అతీతంగా పని చేస్తామని, మా ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యుల సహకారం తో అభివృద్ధి చేసుకొంటాం అని సర్పంచ్ వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, విద్య, వైద్య శాఖల,ఎ యన్ మ్ అంగన్వాడీ, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఎ ఇ , విద్యుత్ అసిస్టెంట్ ఎ ఇ మరియు మహిళా డ్వాక్రా సంఘాల అధ్యక్షులు, ఆశ వర్కర్స్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సమీక్ష సమావేశం లో తీర్మాణం చేసిన పనులు కేంద్రం నిధుల నుండి వచ్చే ధాన్యం నిల్వ గోదాం కోసం 15లక్షలు, డ్వాక్రా మహిళా ఆఫీస్ కోసం 10లక్షలు,మినీ కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం 22లక్షలు, సీసీ రోడ్లు, సైడ్ కాలువలు కోసం 20లక్షలు సాక్షన్ కోసం మరియు గ్రామ పంచాయతీ నిధుల ద్వారా శివాలయ నిర్మాణం మరియు గర్నేపల్లి నుండి రఘునాధ పల్లి వరకు థార్ రోడ్ కోసం, 30 కరెంట్ స్తంబాలు కోసం, హనుమాన్ గుడి నిర్మాణం కోసం మరియు గ్రామ పంచాయతీ ఆఫీస్ నుండి రాళ్ళ గడ్డ వరకు కంకర రోడ్డు కోసం, శానిటేషన్ చేయడం కోసం,



వడ్డెర కాలనీ లో సిసి రోడ్డు, అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి స్కూల్ వరకు సిసి మరియు సైడ్ కాలువ నిర్మాణం కోసం, చల్లా బుచ్చయ్య ఇంటి నుండి డాక్టర్ మధు ఇంటి వరకు సిసి రోడ్ నిర్మాణం, బిక్షపతి ఎడ్ల ఇంటి దగ్గర నుండి గడ్డం ఎల్ల స్వామి నుండి సిసి రోడ్ మరియు సైడ్ కాలువ నిర్మాణం, పాటిమిది వాడ నుండి హనుమాన్ గుడి వరకు సిసి రోడ్, బొమ్మినేని సుధాకర్ రెడ్డి ఇంటి నుండి బొడ్రాయి వరకు సిసి రోడ్, ఇందిరమ్మ ఇండ్లు నలభై సాక్షన్ కోసం,అంగన్వాడీ శాశ్వత బిల్డింగ్ కోసం, చల్ల వెంకటయ్య ఇంటి పక్కన పాత బావి పూడుచుటకోసం, వండ్రంగి కమ్యూనిటీ హాల్ కోసం, మాల కమ్యూనిటీ హాల్ కు చుట్టు ప్రహరీ గోడ కోసం, వడ్డెర కమ్యూనిటీ హాల్ కు ప్రహరీ గోడ, ఎస్సి కమ్యూనిటీ హాల్ పూర్తి చేయడం కోసం, పోచమ్మ గుడికి సిసి రోడ్డు, బతుకమ్మ ఆడటానికి గ్రౌండ్, గ్రామ పంచాయతీ ఆఫీస్ చుట్టు ప్రహరీ గోడ తదితర విషయాలలు శనివారం రోజున పై అభివృద్ధి పనుల కోసం సర్పంచ్ ఆధ్వర్యంలో అధికారుల పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ కు నిధుల సాక్షన్ కోసం పంపించ బడుతుందని సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య తెలిపారు.

# వైభవంగా రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నల్లబెల్లి, డిసెంబరు 28( ప్రజా జ్యోతి):**
నల్లబెల్లి మండల కేంద్రంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర (2026) క్యాలెండర్ను ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు మల్లాడి జయపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్యాల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. సామాజిక సేవా కార్యక్రమాల్లో రెడ్డి సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని, కుల బాంధవులందరూ ఐక్యంగా ఉండి సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల సంఘ బాధ్యులు, ముఖ్య నాయకులు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా యాప్ అమల్లోకి

**పంట వివరాల నమోదులో రైతులకు కీలక సూచనలు చేసిన**

**మండల వ్యవసాయ అధికారి రజిత బన్న**

**నల్లబెల్లి, డిసెంబరు 28( ప్రజా జ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'యూరియా యాప్' సేవలు వరంగల్ జిల్లాలో ఆదివారం రాత్రి 8 గంటల నుంచి అందుబాటులోకి రానున్నాయని నల్లబెల్లి మండల వ్యవసాయ అధికారి రజిత బన్న. ప్రకటనలో తెలిపారు. ఈ యాసంగి (2025-26) సీజన్కు సంబంధించి రైతులు తమకు కావాల్సిన యూరియా కోసం ఈ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.



ఈ క్రమంలో రైతులు పాటించాల్సిన ముఖ్యమైన నిబంధనలను అధికారులు విడుదల చేశారు. **వివరాల నమోదులో జాగ్రత్తలు ఇవే:** యాప్లో పంట వివరాలను నమోదు చేసేటప్పుడు వరి, మొక్కజొన్నలేదాఇతరపంటలసాగువిస్తీర్ణాన్ని(ఎకరాలు,గుంటల్లో)ఖచ్చితంగాఎంటర్ చేయాలి. మార్పులకు అవకాశం లేదు రైతు తన సొంత డిక్లరేషన్తో ఒకసారి వివరాలు సమర్పించిన తర్వాత, పంట పేరును కానీ, విస్తీర్ణాన్ని కానీ మార్చడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ వీలుండదు.
**పథకాలపై ప్రభావం:** యాప్లో నమోదు చేసిన ఈ వివరాలనే ప్రభుత్వం పంట కొనుగోలు, పంట నష్టం పరిహారం, పంట బీమా వంటి ఇతర కీలక పథకాలకు ప్రామాణికంగా తీసుకుంటుంది. కావున, రైతు సోదరులు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకొని, క్షేత్రస్థాయిలో తాము సాగు చేస్తున్న ఖచ్చితమైన వివరాలను మాత్రమే యాప్లో నమోదు చేసి యూరియా పొందాలని వ్యవసాయ అధికారులు విజ్ఞప్తి చేశారు. తప్పుడు సమాచారం నమోదు చేస్తే భవిష్యత్తులో ప్రభుత్వ ఫలాలను కోల్పోయే ప్రమాదం ఉందని రజిత బన్న తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**రఘునాథపల్లి, డిసెంబర్ 28 ( ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ 141.వ.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర రఘునాథపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి మహాత్మా గాంధీ చిత్రపటాలను ప్రదర్శించినఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు హాజరై మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూపీఏ చైర్పర్సన్ సోనియాగాంధీ నేతృత్వంలో, ప్రధాని మన్మోహన్ సింగ్ సారథ్యంలో25 వ తేదీ ఆగస్టు 2005 వ సంవత్సరములో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. ద్వారా ప్రతి ఆర్థిక సంవత్సరములో నైపుణ్యము లేని వయోజనులందరికీ ప్రతి గ్రామీణ కుటుంబంలో పనిని కోరిన వారికి ఆ గ్రామీణ పరిధిలో 100 పని దినములు కనీస వేతనం వచ్చేలాగా చట్ట పరమైన హామీ ఇవ్వబడింది. 90% శాతం కేంద్ర నిధులతో మరియు 10% రాష్ట్ర నిధులు కేటాయించాలి అని రూపకల్పన చేశారు. కానీ ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం 60 %శాతం కేంద్ర నిధులు మరియు 40% రాష్ట్ర నిధులు కేటాయిస్తు ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచే చట్టం తేవడం జరిగింది. గతంలో వ్యవసాయం మీద నల్లచట్టాలు తీసుకురాగా ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో ప్రభుత్వం ఆ చట్టాలను ఉపసంహరించుకుంది. పేద ప్రజల కడుపుకొట్టే ఉపాధి హామీ పనులను నీరుగార్చే విధంగా చేసే నల్లచట్టాల పైన ప్రజ తోటి కాంగ్రెస్ పార్టీ కలిసి చట్టాలను ఉపసంహరించుకునేంతవరకు ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం పాషా, పేర్నె రవి కురుమ, నీలం యువరాజ్, బిర్రు నరసింహులు, మోతిలాల్, రచ్చ సోమనాదం, మినుముల వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కడారి రవి, యాదరాములు, మల్లేష్ నాయక్, గండ్ర కృష్ణ,గంగిడి లక్ష్మ రెడ్డి, మహేందర్, బొట్ల రాజు, కడారి కుమార్, జక్కుల కుమార్, విశాల్ ,కడారి శీను, ఐల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించిన

**బి ఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది క్రిష్ణ చైతన్య రెడ్డి**

**చెన్నారావుపేట డిసెంబర్28( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన రోడ్డ అయిలయ్యఅనారోగ్య కారణంతో మృతి చెందగా స్థానిక పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న **గ్రామ సర్పంచ్ కంది శ్వేత క్రిష్ణ చైతన్య రెడ్డి లిమాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి** ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్నికల ఇంచార్జీ జున్నుతుల మహేందర్ రెడ్డి,2,10 వ వార్డు సభ్యులు ఉప్పుల రాధిక రాజు మూడు రమేష్,ములక సాంబయ్య, ఉప్పునూతులరాజు,రోడకుమారస్వామి,ముక్తీశ్వర్,యాకయ్య,రాఖీ



, రాజాలు రోడ్ద అశోక్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగురవేసిన గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 29.12.2025:** జఫర్ గడ్ మండలంలోని రఘునాథపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగింది, అనంతరం మాట్లాడుతూ భారతీయులే ఆత్మగా..సామాజిక న్యాయమే సిద్ధాంతంగా. సమానత్వమే పూర్తిగా దేశమే శ్వాసగా సాగుతున్న పార్టీ కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు! ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తాటికాయల వెంకటయ్య కోల కృష్ణమూర్తి వార్డు సభ్యులు ఎడ్ల రామ్ చందర్ సీనియర్ నాయకులు గడ్డం రాజశేఖర్ కోల రాజుకుమార్ టేకుమట్ల ఐలయ్య ఎడ్ల నరసయ్య యూత్ అధ్యక్షుడు ఎడ్ల ప్రశాంత్ కాంగ్రెస్ నాయకులు తాటికాయల రమేష్ పల్లపు సది ఎడ్ల



రమేష్ ఎడ్ల వెంకటస్వామి ఎడ్ల బిక్షపతి టేకుమట్ల చెరాలు కోల రవి తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం

**వర్ధన్నపేట డిసెంబర్ 28, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశానుసారంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్ మాట్లాడుతూ, 141 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఘనత కలిగిన పార్టీ అని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి ప్రజాస్వామ్య పరిరక్షణ వరకు కాంగ్రెస్ పార్టీ పాత్ర కీలకమని తెలిపారు.వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతంలోనూ కాంగ్రెస్ పార్టీ సేవలు మరువలేనివని అన్నారు.ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తుళ్ల రవి మాట్లాడుతూ, దేశ ప్రజల కోసం గాంధీ కుటుంబీకులు ప్రాణాలర్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సొంతమని తెలిపారు.వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా



అధ్యక్షురాలు మరపట్ల అరుణ మాట్లాడుతూ, నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ దేశ ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయంని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ, విద్య, ఉపాధి, సాంకేతిక అభివృద్ధి, పేదరిక నిర్మూలన, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన పార్టీ కాంగ్రెస్ పార్టీనేనని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో సోనియా గాంధీ గారి త్యాగాన్ని పలువురు నేతలు గుర్తుచేశారు. పార్టీ రాజకీయంగా నష్టపోయినా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రజల పట్ల చూపిన నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 11న ఓసీ సింహ గర్జనను విజయవంతం చేయాలి

**గందె శ్రీనివాస్ గుప్తా**

**నల్లబెల్లి, డిసెంబరు 28( ప్రజా జ్యోతి):** వచ్చే ఏడాది జనవరి 11న వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న 'ఓసీ సింహ గర్జన' బహిరంగ సభను జయప్రదం చేయాలని ఓసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంలో ఓసీ జేఏసీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి, ఓసీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.ఓసీల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ సభకు అన్ని కుల సంఘాల బంధువులు, ప్రజలు భారీ



సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ గర్జన సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు మల్లాడి జయపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు, వెలమ పరపతి సంఘం డివిజన్ అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వరరావుతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# టేకుమట్ల మండలం ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక

**టేకుమట్ల డిసెంబర్ 28 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్ల మండల ఫోటోగ్రాఫర్స్ నూతన మండల అధ్యక్షుడిగా



అంబరగొండ బుచ్చయ్య ను ఎన్నుకున్నట్లు భూపాలపల్లి ఫోటోగ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు బంద రఘోత్తంరెడ్డి,ప్రధాన కార్యదర్శి కనకం శివ తెలిపారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా అంబరగొండ బుచ్చయ్య,ప్రధాన కార్యదర్శి ఆకునూరి సతీష్,కోశాధికారిగా బొంగోని నరేష్, ఉపాధ్యక్షుడిగా కొమ్రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా అలే నాగేందర్,ముఖ్య సలహాదారులుగా బొంగోని తిరుపతి, నిమ్మల దేవేందర్, కార్యవర్గ సభ్యులుగా బొల్లికొండ వెంకటేష్, దాసరపు రవి,సందేల సురేందర్,కొయ్యడ సురేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బంద రగోతంరెడ్డి,కనకుల శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెల్దండి రాకేష్,మాజీ అధ్యక్షులు దాసరపు సదానందం,నిమ్మల దేవేందర్,ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

# రాయపర్తి గ్రామపంచాయతీలో నేడు ప్రజావాణి కార్యక్రమం

**గ్రామ సర్పంచ్ గారె సయేంద్ర బిక్షపతి**

**రాయపర్తి డిసెంబర్ 28 ప్రజాజ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల



కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయము నందు సోమవారం 29 12 25 రోజున గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ ఉదయం 10 గంటలకు కార్యక్రమం నకు చేరుకొని తమకు వార్డులలో గల సమస్యలను వివరించాలని సర్పంచ్ గారే. సయేంద్ర బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ తమ వార్డుల సమస్యలను ప్రజావాణి దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని కోరారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలి

**వర్ధన్నపేట డిసెంబర్ 28, ప్రజా జ్యోతి :** గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే చట్టబద్ధహక్కును రద్దు చేసే కుట్రలో



భాగమే కేంద్ర ప్రభుత్వం వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకు వస్తుందని తక్షణమే ఈ చట్టాన్ని రద్దుచేసి మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని లేకపోతే దరిద్ర రేఖకు దిగువనున్న పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని 41వ అధికరణ ప్రకారం ఉపాధి హక్కుకు అనుకూలంగా 2005 సంవత్సరములో ప్రజలు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా అప్పటి యూపీఏ ప్రభుత్వము మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుక వచ్చిందని అన్నారు. గత 20 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా పేదలు కూలీలు ఉపాధి పొందుతూ జీవన భృతి కొనుగోలు శక్తి కలిగి ఉంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో వంద రోజులు పని దినాలు గ్యారెంటీ కలిగిన చట్టాన్ని 200 రోజులకు పెంచి దినసరి కూలీ పెరిగిన ధరలకు అనుకూలంగా చేయాలని డిమాండ్ చేస్తుంటే ఉన్న చట్టాన్ని రద్దు పరుస్తూ వి బి జి రామ్ జి పేరుతో అనేక షరతులతో చట్టాన్ని రూపొందించి రాజ్యాంగ ఉల్లంఘనకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే విబిజి రామ్ పేరుతో తీసుకువచ్చిన చట్టాన్ని రద్దు చేయకపోతే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం కొత్త భారత దేశ ఆవిష్కరణకు నాంది అని,పరాయి పాలన సంకెళ్ళ నుండి విముక్తి చేసిన పార్టీ దేశ ప్రజలకోసం పుట్టిన కాంగ్రెస్ పార్టీ అని,తెలంగాణ తెచ్చిన పార్టీ,తెలంగాణ ఇచ్చిన పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ములుగు జిల్లా ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిజేపి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు మారుస్తూ పార్లమెంటులో ఏకపక్షంగా ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం పరిపాలన దేశ ప్రజలు విసుగు చెందారని పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు కొమ్ము కాస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా,మండల నాయకులు,యూత్‌నాయకులు,సీనియర్‌నాయకులు,ప్రజాప్రతినిధులు చైర్మన్లు,డైరెక్టర్లు,అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో గట్టికల్ సర్పంచ్ చెవ్వు హేమలత కాశీనాథం కు ఘన సన్మానం

**రాయపర్తి డిసెంబర్ 28 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలము లోని స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికైన ముదిరాజ్ సర్పంచులకు ఆదివారం మేపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్) ఆధ్వర్యంలో ఆదివారం హనుమ కొండ జిల్లా గోపాలపురంలోని వేలాసిటీ కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ సన్మానంలో రాయపర్తి మండలము లోని గట్టికల్ గ్రామ సర్పంచ్ చెవ్వు హేమలత కాశీనాథమును సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత కాశినాదం మాట్లాడుతూ తనను సర్పంచిగా ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన మీద నమ్మకంతో తనను ఎన్నుకున్నందుకు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామాభివృద్ధికి పాటు పుడతానని ఎవరికి ఏ సమస్య వచ్చిన ముందుండి సమస్యలు తీరుస్తానని ఆయన




అన్నారు. ఈ సందర్భంగా. ముదిరాజ్ కులస్తులకు ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ యూనియన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నెక్కొండ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, తెలంగాణ ప్రజల దశాబ్దాల కల అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు. ఈ వేడుకల్లో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.

# జిల్లాలో తగ్గిన క్రైమ్ రేట్ వార్షిక నివేదికలో వెల్లడించిన జిల్లా ఎస్పీ సంకీర్త్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సంకీర్త్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే జిల్లా క్రైమ్ రేట్ తగ్గిందని అదే కాకుండా 2025 సంవత్సరంలో 3134 కేసులు నమోదు అయినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. వార్షిక క్రైమ్ నివేదిక ద్వారా గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం 2025 లో క్రైమ్ రేటు 5% తగ్గుముఖం పట్టినట్లు ఎస్పీ తెలిపారు. అనేక కార్యక్రమాలు అవగాహన నిర్వహించడం వల్ల ప్రజల్లో మార్పు రావడం వల్ల కేసులు తగ్గుముఖం పట్టాయని ఎస్పీ అన్నారు. ఈ సంవత్సరంలో నిర్వహించిన సరస్వతి పుష్కరాలను ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించామని రాబోయే గోదావరి అంత్య పుష్కరాలకు పకడ్బంది చర్యలు చేపట్టబోతున్నమని,జిల్లాలో ఈసంవత్సరం వివిధ కేసుల్లో నిందితులకు కోర్టు జీవిత ఖైదు విధించిందని,రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవేర్నెస్ ప్రోగ్రామ్ లు ఏర్పాటు చేశామని ప్రజలకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పిస్తున్నామని, నిషేధిత డ్రగ్స్ మాఫియాపై ఉక్కు పాదం మోపుతామని ఆయన అన్నారు. రాబోయే మేడారం జాతరకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని,జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సంకీర్త్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నరేష్ కుమార్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ పాల్గొన్నారు.

# పల్నాటి సబిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు డిమాండ్

**చెన్నారావుపేట డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**చెన్నారావుపేట మండలం



లింగాపురం గ్రామానికి చెందిన పల్లాటి సబిత విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది వీరికి ఇద్దరు కూతుర్లు దేవిక సహస్ర వీరికి ఎలాంటి ఆస్తులు లేవు కడు నీరుపేదరికనికి చెందిన కుటుంబాన్ని ఎన్ హెచ్ ఆర్ సి మండల అధ్యక్షులు మంద నరేష్ ఆధ్వర్యంలో పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేసిన ఎన్ హెచ్ ఆర్ సి కమిటీ నాయకులు జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ మండల అధ్యక్షులు మంద నరేష్ ఉపాధ్యక్షురాలు అలవాల కళ్యాణి ప్రధాన కార్యదర్శి నూనె తిలక్ చిరంజీవి లింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ తప్పేట రమేష్, పల్లాటి రమేష్,పల్లాటి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్

**వర్ధన్నపేట డిసెంబర్ 28, ప్రజా జ్యోతి :** తెలంగాణ దక్షిణ కాశీగా



ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా అర్చకులు ఆలయ సంప్రదాయబద్ధంగా వేదమంత్రాలతో ఈగ మల్లేశం కుటుంబ సభ్యులకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం- సంగీత దంపతులు శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు ఈగ మల్లేశం కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ పార్టీకి రాద్ధాంతం ఎందుకు

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



**వర్ధన్నపేట డిసెంబర్ 28, ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరును మార్చడంపై రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పాటిస్తున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఉపాధి హామీ పథకం గ్రామాల్లో హేతుబద్ధంగా అమలు కావడానికి మరియు ఎటువంటి అవినీతి లేకుండా నిజమైన లబ్ధిదారుల కోసం పని చేసే వారి కోసమే పని కల్పించడం అనే విధంగా కేంద్ర ప్రభుత్వం పథకాన్ని అమలు చేస్తూ నిధులను దుర్వినియోగం చేయకుండా ప్రజలకు 100% నిధులను సమకూర్చే విధంగా రైతుల కోసం కూలీల కోసం కేటాయిస్తున్న నిధులు వారి కోసమే ఖర్చు చేసే విధంగా పనిచేస్తూ ఉపాధి హామీ పథకంలో తీసుకువచ్చిన మార్పుల వల్ల గ్రామీణ ప్రజలకు మరియు కూలీలకు లబ్ధిదారులకే న్యాయం జరుగుతుందని మహేందర్ రెడ్డి పత్రికా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధి కోసం గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులకు రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతు నిధులను కేటాయించి గ్రామ మరియు ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేయాలని అలాగే స్థానిక ఎమ్మెల్యేలు ఎంపీలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను సక్రమంగా ఉపయోగించి ప్రజలకు న్యాయం చేయాలని కేంద్రం కేటాయించిన నిధులను మేము మా జేబు నుంచి ఖర్చు చేస్తున్నామని చెప్పుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎమ్మెల్యేలు ఎంపీలు డబ్బాలు కొట్టుకోకుండా గ్రామాల అభివ ృద్ధి కోసం పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాంట్రాక్టుల కోసం వారి కార్యకర్తల బాగోగుల కోసం వారికి కాంట్రాక్ట్ లిపించి గ్రామాలను నాశనం చేయొద్దని గ్రామాల అభివృద్ధి గురించి స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎంపీలు పాటుపడాలని మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు ఎంపీలు స్థానిక సర్పంచులు అందరూ కలిసి వికసిత్ భారత్2047.లక్ష్యంగా పనిచేయాలని మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఘనంగా కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వెంకటాపురం,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిరావే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గ ృహం ముందుఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పార్టీ జెండాను మండల అధ్యక్షుడి చేతుల మీదుగా ఎగరవేసి ఇందిరాగాంధీ విగ్రహం ముందు ఆవిరావే దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని జై కాంగ్రెస్,జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందరరేగా నాయకుల మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్య పోరాటంలో,దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అపూర్వ సేవలనుస్మరించుకున్నారు.దేశానికిస్వాతంత్రం తీసుకురావడంలో మహాత్మా గాంధీ,జవహర్లాల్ నెహ్రూ,సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి ఎందరో మహానేతలు కీలక పాత్ర పోషించారని వారి సేవలను కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం,సామాజిక న్యాయం,సమానత్వం అనే విలువలతో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు.ప్రజల హక్కుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా



ప్రభుత్వం పనిచేస్తుందని,అదే కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవానికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు,బ్లాక్ అద్యక్షులు చిడెం సాంబశివరావు,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష,సీనియర్ నాయకులు కాల్వ సుందర్రావు,మద్దుకూరి ప్రసాద్,వేల్పూరి సత్యనారాయణ,ఉప్పల హరి,మాజీ ఎంపిటిసిలు కొండపర్తి సీతాదేవి,గార్లపాటి రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని

**- డిమాండ్ చేస్తూ నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**పర్వతగిరి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలో భారత్ పెట్రోల్ పంప్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందరరేగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతూ..మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. వలసలను అరికట్టి, పేదరికం తగ్గించి, పేదలకు స్థానికంగానే ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో యూపీఏ హయాంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ , సోనియా గాంధీ నాయకత్వంలో ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చినట్టు తెలిపారు. కానీ బీజేపీ ప్రభుత్వం ఈ పథకం పేరులో నుంచి 'మహాత్మా గాంధీ' పేరును తొలగించి, చరిత్రను చెరిపివేయాలని చూస్తోందని మండిపడ్డారు. గతంలో కేంద్రమే పూర్తి భారాన్ని మోసేదని, ఇప్పుడు 60:40 నిష్పత్తితో రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపుతున్నారని, పాత పద్ధతిలోనే పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిదురు శంకర్, పట్టణం అధ్యక్షులుకుసంరామచందర్,కాంగ్రెస్పార్టీబలపరిచినసర్పంచ్లు, ఉపసర్పంచులు,వార్డ్ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ నాయకులు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు, పలువురు సీనియర్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**వెంకటాపురం,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని అంకన్నగూడెం



గ్రామానికి చెందిన బొగ్గుల నవీన్(33)చేపల వేటకు వెళ్లి మ ృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మ ృతుడైన నవీన్ శనివారం మధ్యాహ్నం గ్రామస్తులతో కలిసి గోదావరి నది కోరెగడ్డ సమీపంలో ఉన్న నీటిమడుగులో చేపలు పట్టేందుకు వెళ్లాడని,నీటిలో దిగగానే అకస్మాత్తుగా పిట్స్ రావడంతో మోకాళ్ళ లోతు నీటిలో కుప్పకూలిపోయి నీటిలో ఊపిరాడక అక్కడికక్కడే మ ృతి చెందాడని తెలిపారు.ఇతనికి గత కొంతకాలంగా మూర్ఛ వ్యాధి ఉన్నట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారని అన్నారు.ఈ ఘటనపై మ ృతుని భార్య బొగ్గుల మౌనిక(మేరీ)ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి చేరుకొని మ ృతదేహాన్ని నీటిమడుగు నుండి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని,మ ృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రమాదంలో గాయపడిన గూడేల్లి యాకయ్యను పరామర్శించిన

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి**



**రాయపర్తి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి:** పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్వి రెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెల్లి యాకయ్య ఇటీవల ప్రమాదశాత్తు కాలుజారి పడడంతో కాలు ఫ్రాక్చర్ కాగా సర్జరీ చేయించుకుని ఇంటికి వచ్చి విశ్రాంతితీసు కుంటుండగా పరామర్శించిన ఆదివారంరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డిగ్రామ సర్పంచ్ చిర్రవేణు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ లేత ఆకుల రత్నాకర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు బీరం వెంకట్ రెడ్డి ఉల్లెంగల యాదగిరి, తుమ్మ భూపాల్ రెడ్డి, బొమ్మినేని రాజిరెడ్డి ,ఉల్లెంగల నరసయ్య,బండ యాదగిరి ,యాకూబ్ రెడ్డి, గాడి పెల్లి వెంకన్న, వలబోజు శ్రీనివాస్, గబ్బెట బాబు బోయిని మల్లేష్, కొమురయ్య సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ శ్రీధర్ పతదితరులు పాల్గొన్నారు.

# చీరల పంపిణీ చేసిన సర్పంచ్ బుర్ర సుదర్శన్

**చెన్నారావుపేట డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి ):** పాపయ్య పేట గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరలను, మహిళా సంఘాలకు సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు మరాఠీ కట్టయ్య, గుర్రం రవి, మరపాల హైమా వీరస్వామి, టేకుల స్వామి, మేడి మాధవి, కన్నం శ్రీలత, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు. మర్రి కట్టయ్య మహిళా సంఘం అధ్యక్షులు, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# మేడారం ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులు

**- కట్టుదిట్టమైన భద్రతతో భక్తులకు సాఫీగా దర్శనం- 200 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్త్**

**- ఒక వైపు ఆలయ నిర్మాణ పనులు మరో వైపు భక్తుల దర్శనం**

**- పక్కా ప్రణాళికతో ట్రాఫిక్ క్లియరెన్స్,క్రౌడ్ నిర్వహణ**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు నెల రోజుల ముందే ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.సుమారు 200 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టగా,అదనపు ఎస్పీ (ఓఎస్డీ)శివమ్ ఉపాధ్యాయ, అదనపు ఎస్పీ సదానందం,ఏఎస్పీ మనన్ బట్,ములుగు డిఎస్పీ రవీందర్,జిల్లాలోని ఉన్న సిఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు,ఎస్సైలు బందోబస్తులో పాల్గొన్నారు. ప్రస్తుతం ఆలయ పునరుద్ధరణ నిర్మాణపనులు కొనసాగుతూ ఉన్నప్పటికీ,ముందస్తు ప్రణాళికతో పోలీసులు సమర్థవంతంగా జనసందోహాన్ని నియంత్రించారు. ప్రత్యేకంగా రూపొందించిన ట్రాఫిక్ నిర్వహణ ప్రణాళిక ద్వారా ఆలయం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఎస్పీ చర్యలు తీసుకున్నారు. భక్తులకు సాఫీగా,శాంతియుతంగా దర్శనం కల్పించడంలో పోలీసులు పూర్తిస్థాయిలో బందోబస్త్ నిర్వహించారు.



# జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే సహించం

**నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతల హెచ్చరిక**

**వర్ధన్నపేట డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :**
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ సహించబోదని వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ పేరును పథకం నుంచి తొలగించాలనే కుట్రలను తిప్పికొడతామని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ అన్నారు. స్వాతంత్ర పోరాట యోధుడు మహాత్మా గాంధీ పేరును తొలగించడం అన్యాయమని ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తుళ్ళ రవి పేర్కొన్నారు.గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని వర్ధన్నపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరుపట్ల అరుణ తెలిపారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తే ప్రజలను ఏకం చేసి ఉద్యమిస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశానుసారంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, గాంధీ కుటుంబీకులపై నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీతో గెలిచిందని ఆరోపిస్తూ, రాబోయే రోజుల్లో కేంద్రంలో



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎంక్వైరీ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.జాతీయ ఉపాధి హామీ పథకం పేద ప్రజల పథకమని, దీనిని ప్రజలు కాపాడుకుంటారని, బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అభివృద్ధికే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. ప్రజల అభివృద్ధి కంటే కార్పొరేట్ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరుపట్ల సాయి, అంబేద్కర్ నగర్ సర్పంచ్ చిటూరి రాజు, మాజీ కౌన్సిలర్లు మంచాల రామకృష?, సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, తీగల సునీత గౌడ్, లింగం రజిత రెడ్డి, పాక సుజాత, సాంట్ ఎర్ర శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సమ్మయ్య, రాఖీ ముదిరాజ్, బిర్రు సురేందర్, చిలుముల భాస్కర్, తుమ్మల కుమారస్వామి,చేరాలు నందిపాక భాస్కర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి వాడలో మురికి కాలువను శుభ్రం చేయించిన సర్పంచ్ గారే సయేంద్ర బిక్షపతి

**రాయపర్తి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కుమ్మరివాడలోవరద కాలువ మురుగు నీటితో నిండి పోవడం వల్ల ఆప్రాంతమంతా దుర్గంధము తోనిండి ఉండడం తో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. స్థానిక ప్రజలు సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకురాగా వారు స్పందించి వేంటనే జే సీ బీ తో మురికి కాలువను శుభ్రం చేయించి,పరిసరాలను పరిశుభ్రం చేయించడం జరిగింది. స్థానిక ప్రజలు రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి కీ ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపర్తి గ్రామాన్ని పారిశుధ్యరహిత గ్రామంగా తీర్చిదిద్దరమే తన ఏకైక లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ కె రాంచంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎండీ మైమూద్ మరియు మాజీ పాక్స్ డైరెక్ట్



కుంట రమేష్,నాయకులు గారే శ్రీనివాస్, చెగొండ ప్రశాంత్ గ్రామ పంచాయతీ సిబ్బంది కొండేటి రాజు తతితరులు పాల్గొన్నారు.

# చైనా మంజా విక్రయిస్తే కఠిన చర్యలు రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్

**ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి**

**రఘునాథపల్లి, డిసెంబర్ 28( ప్రజాజ్యోతి) :**
చైనా మంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి.సబ్ ఇన్స్పెక్టర్ దూదిమెట్ల నరేష్ యాదవ్ అన్నారు.ఆదివారం వారు మాట్లాడుతూ. దుకాణదారులు ఎవరు నిషేధిత చైనా మంజాను విక్రయించకూడదని వారు హెచ్చరించారు. నిబంధనలు అధిక్ర మించి విక్రయాలు జరుపుతే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు లైసెన్సులను రద్దు చేస్తామని అన్నారు. చైనా మంజా వలన ద్విచక్ర వాహనదారులు పాదాచారుల మెడలు మొఖము కోసుకోపోయి ప్రాణ ప్రయం సంభవిస్తాదని ఆకాశంలో ఎగిరే పక్షులు దారంలో చిక్కుకొని తీవ్రంగా గాయపడడం మరణించడం జరుగుతుందని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు పలు జాగ్రత్తలు తీసుకొని పిల్లలకు తగు సూచనలు చేయాలని వారు సూచించారు.

# కాంగ్రెస్ పార్టీకి భారీఎదురుదెబ్బ

**కాంగ్రెస్ యువజన నాయకుడు బి.ఆర్ఎస్ లో చేరిక**

**రాయపర్తి డిసెంబర్ 28 ప్రజాజ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చందు శేఖర్ ఆదివారం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీ ఆర్ఎస్‌లో చేరారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాయపర్తి యువజన నాయకుడు చందు శేఖర్, ఆదివారం హైదరాబాద్ నంది హిల్స్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీమంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో కండువా ధరించి బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూయువ నాయకులు ముందుకు రావడంతో పార్టీకి బలము రాయపర్తిలో బీఆర్ఎస్ మరింత బలపడుతుంది అన్నారు. ఈ సందర్భంగా చందు శేఖర్ మాట్లాడుతూరాయపర్తి ప్రజల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ వేదిక మరింత ప్రభావవంతమని భావించి ఈ నిర?యం తీసుకున్నాను అని తెలిపారు.



# పర్వతగిరిలో జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిరావే దినోత్సవ వేడుకలు

**పర్వతగిరి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిరావే దినోత్సవాన్ని పర్వతగిరి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరంలో,దేశ నిర్మాణంలో చేసిన అపూర్వ సేవలను స్మరించుకున్నారు. అనంతరం శ్రీనివాస నాయక్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతు 141 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు, లౌకికత్వం మరియు సామాజిక న్యాయం పట్ల తన నిబద్ధతను ఈ ఆవిరావే దినోత్సవ వేడుకలు మరోసారి చాటిచెప్పాయి. తెలంగాణ ప్రజల సేవలో పార్టీ మరింత బలోపేతం కావలని తేలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతు దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహానాయకుల సేవలు మరువలేనివని పేర్కొన్నారు.సామ్యవాద భావజాలంతో ప్రజలకు విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి మౌలిక హక్కులను అందించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్,పట్టణం అధ్యక్షులు కుసం రామచందర్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌లు,ఉపసర్పంచులు,వార్డ్ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ నాయకులు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు,పలువురు సీనియర్ పార్టీ నాయకులు, పార్టీ పదాధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం



**పరకాల, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల పట్టణ బస్టాండ్ సెంటర్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా గాంధీ చిత్రపటాలతో ఆందోళన చేపట్టారు. పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ, గాంధీ పేరు పలికితే మోదీ, అమిత్ షా ఉలిక్కిపడతారని విమర్శించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు వరంగా నిలిచిన జాతీయ ఉపాధి హామీ పథకానికి బీజేపీ ప్రభుత్వం నిధుల కోతలు పెడుతూ, గాంధీ పేరును తొలగించడం అప్రజాస్వామికమని అన్నారు. కుల, మత రాజకీయాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా

**వీణవంక, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** వీణవంక మండలంలోని అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఆర్థిక భరోసా లభించింది. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ చొరవతో 11 గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల 71 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రణవ్ పంపిణీ చేశారు. చికిత్స ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చిందని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

**-జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్**

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 28, ప్రజాజ్యోతి:** ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. 2025 డిసెంబర్ 28 ఆదివారంరోజున టీచర్స్ భవన్ లో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి కూడా వారే కాబట్టి ముఖ్యమంత్రి వారి విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలోనే జరిగింది కాబట్టి ప్రభుత్వ పాఠశాల స్థితిగతులు ఉపాధ్యాయుల సమస్యలు వారికి అవగాహన ఉందని అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ సంఘాల నాయకులతోని టీచర్ ఎమ్మెల్సీ ల తోని మాట్లాడుతున్నారని అదేవిధంగా త్వరలోనే హెల్త్ కార్డులు ఉద్యోగ ఉపాధ్యాయులకు మంజూరు కాబోతున్నాయని వారన్నారు ఉపాధ్యాయ సంఘాల్లో పెద్ద సంఘమైన పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతుందని అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పుడు రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో సంప్రదిస్తున్నారని వారన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించాయని వారన్నారు అదేవిధంగా టెట్ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆనంద్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం పైలెట్ గా మండలానికి ఒక పాఠశాలలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ప్రవేశపెట్టబోతుందని అన్నారు ప్రతి విద్య సంవత్సరం ఆరంభంలోనే ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ



బదిలీలు పదోన్నతులు జరిపించాలని వాటి వలన జీరో స్కూల్స్ బెడద తప్పుతుందని వారన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు చాలా కాలం బిల్లులు పెండింగ్లో ఉన్నాయని పిఆర్సి డిఏ పెండింగ్ లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారి కోరారు అనంతరం 2026 టేబుల్ మరియు వాల్ కేలండర్లను శాసనసభ్యులు ఆవిష్కరించారు. ఈ మాసంలో పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయులను సన్మానించారు ప్రముఖ విద్యావేత్త సరస్వతి శిశు మందిర్, వాణి సహకార జూనియర్ కాలేజ్ వ్యవస్థాపకులు కాసుగంటి సుధాకర్ రావు మృతికి సంతాపంగా ఉపాధ్యాయులు రెండు నిమిషాలు మౌనం పాటించారు 300 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం మాస పత్రిక సభ్యులు అబ్దుల్ జమీల్ ఏవియన్ రాజు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున కాంగ్రెస్ నాయకులు పెండం రాములు ఒద్ది రామ్మోహన్ రావు శ్రీరామ్ బిక్షపతి దాసరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్‌రావు కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గొప్ప నాయకులను అందించిన పార్టీ కాంగ్రెస్ అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల త్యాగాలను దేశ ప్రజలు ఎప్పటికీ మరువరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగ జాగృతి జిల్లా కమిటీ ఎన్నిక

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి జిల్లా మాదిగ జాగృతి సంఘం జిల్లా కమిటీ ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి, జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా ఎదుళ్ల శంకరయ్యను, ఉపాధ్యక్షుడిగా ఆవునూరి సతీష్‌ను, ప్రధాన కార్యదర్శిగా మాతంగి రేవంత్‌ను ఎన్నిక చేశారు. అలాగే కార్యదర్శులుగా బూడిద మహేందర్, జైకర్ బాబును, కోశాధికారిగా రమాకాంత్‌ను నియమించారు. కమిటీ సభ్యులుగా కాదశి రమేష్, కుక్క అవినాష్, ఆషాడం ముకేశ్, ఆషాడం విక్రమ్, సతీష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, గతంలో మాదిగ జాగృతి చేపట్టిన సాంస్కృతిక ఉద్యమాన్ని పూర్వ వైభవంతో కొనసాగించేందుకు గ్రామ స్థాయిలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. మాదిగ జాగృతి సంఘాన్ని గ్రామ గ్రామానికి విస్తరించి బలమైన ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఇందుకోసం ఉద్యోగులు, విద్యావంతులు, యువత, నాయకులు అందరూ కలసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ సమిష్టిగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

# మోదీ, బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం

**6.5 కోట్ల తో మినీ స్టేడియం మంజూరు**

**జమ్మికుంట, డిసెంబర్28 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ చిత్రపటాలకు బీజేపీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం నుండి 6 కోట్ల 50 లక్షల నిధుల మంజూరుకు బండి సంజయ్ కృషి చేశారని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు అన్నారు. రాజు, ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల యువత, విద్యార్థుల శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగించే క్రీడలకు అవకాశం కల్పించారని అన్నారు. 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ కి మంజూరు కి తోడ్పడినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టును "ఖేలో ఇండియా పథకం" కింద చేపట్టనున్నారు. ఇందుకోసం కేంద్రం తన వంతుగా 6.50 కోట్లు మంజూరుకు పాలనాపరమైన అనుమతినిచ్చిందని అన్నారు. ఈ మేరకు యువజన అభివృద్ధి, పర్యాటకం సంస్కృతి క్రీడల శాఖ అండర్ సెక్రటరీ చంచల్ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా పాలనాపరమైన అనుమతినిస్తూ లేఖ రాశారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకోటి గణేష్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, పల్లపు రవి, బచ్చు శివ, అబ్బిడి తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.